తెలుగు / TELUGU

పేపరు I / Paper I

(సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ట మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టి వేయక పోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. సమాధానం 150 పదాలకు మించరాదు : ***10×5=50***

(a) ద్రావిడ భాషలో తెలుగు ప్రాచీనతను తెలియజేయండి. *10*

(b) ఆంధ్రం, తెనుగు, తెలుగు రూపాల పరిణామ వికాసాన్ని వివరించండి. *10*

(c) వాడుక భాష పరిణామ వికాసాలను తెల్పండి. *10*

(d) ప్రామాణిక వ్యవహారిక మాండలిక భాషల మధ్యగల భేద సాదృశ్యాలను తెల్పండి. *10*

(e) తెలుగు భాషపై గల ఇతర భాషా ప్రభావాలను వివరించండి. *10*

Q2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) ఆధునిక తెలుగు వికాసానికి భాషా సాహిత్యోద్యమ ప్రభావాలు ఏ విధంగా తోడ్పడ్డాయి. *20*

(b) తెలుగులోని ప్రసిద్ధ మాండలిక భేదాలను విశ్లేషించండి. *20*

(c) అనువాదంలోని ప్రధాన సమస్యలను చర్చించండి. *10*

Q3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) వర్ణ, పద వాక్యరూపాల మధ్య గల అవినాభావ సంబంధాలను వివరించండి. *20*

(b) శాస్త్ర సాంకేతిక పరిభాషకు సంబంధించిన కొత్త పదాల సృష్టిలో ఏదురయ్యే సమస్యలు తెల్పండి. *20*

(c) తెలుగును ఆధునీకరించడంలో ప్రసార మాధ్యమాల పాత్రను తెల్పండి. *10*

Q4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) ద్రావిడ భాషల పుట్టు పుర్వోత్తరాలను వివరించండి. *20*

(b) ప్రాచీన ద్రావిడ భాషలలో కనిపించే ప్రత్యేక అంశాలను గుర్తించండి. *20*

(c) 'మాండలికాలు భాషాభివృద్ధికి ఎంతగానో దోహదం జేస్తాయి' చర్చించండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు : *10×5=50*

(a) ప్రాఙ్నన్నయ యుగంలోని సాహిత్య తీరుతెన్నులను ఉదాహరణ పూర్వకంగా వివరించండి. *10*

(b) తిక్కన నాటకీయ ప్రతిభను విశ్లేషించండి. *10*

(c) శివకవుల కావ్య వస్తు రూపాలను సమీక్షించండి. *10*

(d) శ్రీనాథుని భక్తితత్వాన్ని తెలియ జేయండి. *10*

(e) 'నవల, కథానిక ఆధునిక యుగ సాహిత్య ప్రక్రియలు' చర్చించండి. *10*

Q6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) దక్షిణాంధ్ర యుగంలో రఘునాథ నాయకుడు చేసిన సాహిత్య కృషిని సమీక్షించండి. *20*

(b) ఆధునిక యుగంలో వచ్చిన ప్రధాన సాహిత్యోద్యమాలను పరిచయం చేయండి. *20*

(c) ద్విపద, శతక ప్రక్రియల లక్షణాలను తెల్పండి. *10*

Q7. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) మార్గ, దేశి కవితా లక్షణాలను వివరించండి. *20*

(b) అన్నమయ్య సంకీర్తనల్లోని దేశీయతను వివరించండి. *20*

(c) దళిత వాద వివాదాలను తెల్పండి. *10*

Q8. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

(a) కావ్య, ప్రబంధ ప్రక్రియల మధ్య గల తేడాలను వివరించండి. *20*

(b) ప్రాచీన కవయిత్రుల సాహిత్య కృషిని వివరించండి. *20*

(c) జానపద సాహిత్యంలోని ప్రధాన విభాగాలను పరిచయం చేయండి. *10*

Optional Province · optionalprovince.com